
# నియోజకవర్గ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు



**సత్తుపల్లి అక్టోబర్01(ప్రజాజ్యోతి):** విజయదశమి పర్వదిన సందర్భంగా,ప్రతి కుటుంబంలో విజయాలు చేకూరాలని, దుర్గామాత దీవెనలు ప్రతి ఒక్కరి లో విరివిగా ఉండి, అభివృద్ధిలోనూ ముందుండాలని, దేవీ నవరాత్రులు పూజలు ఫలించి, నియోజకవర్గంలోని ప్రజలందరూ అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో విరజిల్లాలని, త్రిశక్తి దేవుని పూజిస్తే పరాజయం ఉండదని, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజయాలకు నాంది విజయదశమి అని, బుధవారం ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో దసరా పండగ జరుపుకోవాలని,మన సారా కోరుకున్నారు. బంధువులు, రక్తసంబంధీకులు లతో ఇల్లు కళకళలాడుతూ, సుఖసంతోషాలతో వర్ధిల్లుతూ,పండగ జరుపుకోవాలని,ప్రతి ఒక్కరికి పేరుపేరునా దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
గురువారం | 2 | అక్టోబర్ | 2025 • పేజీలు : 3



# నిర్ణీత లక్ష్యం మేరకు రైస్ డెలివరీ పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- 20 రోజులలో పెండింగ్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి
- పెండింగ్ రా రైస్ డెలివరీపై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్


**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక నిర్ణీత లక్ష్యం మేరకు రైస్ డెలివరీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం పెండింగ్ రా రైస్ డెలివరీ పై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా నుంచి గత ఖరీఫ్ సీజన్ పెండింగ్

మిగతా 2 లో...



# ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి

- మాస్టర్ ట్రైనర్, జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్
- నిబంధనల పట్ల ప్రతి అధికారి సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి
- నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన మాస్టర్ ట్రైనర్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలని మాస్టర్ ట్రైనర్/ జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్ అన్నారు.బుధవారం డిపిఆర్సి భవనంలో నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులకు, మాస్టర్ ట్రైనర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్ మాట్లాడు తూ స్థానిక సంస్థల నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు వారి పరిధిలో గల విధులు, హక్కుల, నిబంధనల గురించి సంపూర్ణ అవగాహన కల్గి ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరు తమకు కేటాయించిన హ్యాండ్ బుక్ ఒకటికి రెండుసార్లు పరిశీలించాలని, ముఖ్యమైన నిబంధనలు మార్క్ చేసి పెట్టుకోవాలని అన్నారు.మనకు కేటాయించిన హ్యాండ్ బుక్ మనకు భగవద్గీత,ఖురాన్,బైబిల్ లాంటిదని, అందులోని నిబంధనలు తూ.చ. తప్పకుండా పాటించాలని అన్నారు. రిటర్నింగ్ అధికారులు నామినేషన్ ల స్వీకరణ, స్క్రూటినీ,ఉపసంహరణ గుర్తుల కేటాయింపు ప్రక్రియ జాగ్రత్తగా చేయాలని అన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

# అమ్మవారి దీవెనలు అందరిపై ఉండాలి

- సంక్షేమ పథకాలతో పెరిగిన ప్రజాధరణ.
- పేదల కుటుంబాలలో దసరా అనందాలు వెరవాలి.
- వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్.



**కారేపల్లి, అక్టోబర్ 1,ప్రజాజ్యోతి :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాల అమలుతో ప్రభుత్వానికి ప్రజాధరణ పెరిగింది, ప్రజలు ఆనందంగా దసరా ఉత్సవాలు జరుపుకోవాలని, అమ్మవారి దీవెనలు ప్రతి ఒక్కరిపై ఉండాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. మంగళవారం రాత్రి సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి లో బతుకమ్మ సంబురాలలో పాల్గన్నారు. అనంతరం కోటమైసమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలతో దేవాదాయశాఖ అధికారులతో జాతరపై చర్చించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే

మిగతా 2 లో...

# స్పందించిన మున్సిపాలిటీ అధికారులు...

- ప్రజాజ్యోతి రూరల్ విలేఖరికి ప్రజల అభినందన.

**ప్రజా జ్యోతి దినపత్రిక ఎఫెక్ట్.**


ప్రజాజ్యోతి
సీజనల్ వ్యాధులకు నిలయంగా ఆ కాలనీ...



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** ఖమ్మం రూరల్ మండలంలోని ఎదులాపురం మున్సిపాలిటీలో వెంకటగిరి ఎస్సి బిసి కాలనీలో 26 సెప్టెంబర్ నా ప్రజా జ్యోతి దినపత్రిక విలేఖరి రాసిన "సీజనల్ వ్యాధులకు నిలయంగా ఆ కాలనీ " అనే కథనానికి ఏదులాపురం మున్సిపాలిటీ అధికారులు స్పందించారు. శానిటేషన్ స్పెషల్ ఆఫీసర్ మధు ఆదేశాల మేరకు సంబంధిత జవాను రామయ్య తన సిబ్బందితో వచ్చి, శానిటేషన్, బ్లీచింగ్, చెట్లు నరికించడం జరిగింది.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్న పంచాయతీ కార్యదర్శులు



**కారేపల్లి, సెప్టెంబర్ 1,ప్రజా జ్యోతి:** సింగరేణి మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో బతుకమ్మ సంబరాల్లో భాగంగా చివరి రోజైన మంగళవారం రాత్రి సద్దుల బతుకమ్మ ఉత్సవాలను మండల పరిధిలోని గ్రామపంచాయతీ కార్యదర్శులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా రంగురంగుల, రకరకాల పూలతో బతుకమ్మను పేర్చి మధ్యలో గౌరమ్మను ఉంచి గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆటపాటలతో ఉత్సాహంగా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గంగలో బతుకమ్మను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ ఎం రమేష్, ఎంపీ ఓ ఎం. రవీంద్ర ప్రసాద్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

- తెదేపా నేత తాళ్లూరి అప్పారావు..



**తల్లాడ(ఏన్కూర్), అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి న్యూస్):** ఖమ్మం జిల్లా ప్రజలందరికీ తెలుగుదేశం పార్టీ నాయకులు తాళ్లూరి అప్పారావు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ పది రోజులపాటు బతుకమ్మ ఉత్సవాలను వైభవంగా నిర్వహించిన ఆడపడుచులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. బతుకమ్మ పండగ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి నిదర్శనంగా ఈ విజయదశమి పండుగను జరుపుకుంటారని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.

## గంగారం గ్రామ ప్రజలకు దసరా శుభాకాంక్షలు మధుబాబు



**సత్తుపల్లి అక్టోబర్01(ప్రజా జ్యోతి):** గంగారం గ్రామ అభివృద్ధి ప్రదాత దాసరి వెంకటరామిరెడ్డి తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి విజయదశమి పర్వదిన సందర్భంగా,గంగారం గ్రామ, పరిసర ప్రాంత ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం దసరా పండుగ సందర్భంగా ప్రతి కుటుంబంలో సుఖము,సంతోషము వర్ధిల్లాలని, అభివృద్ధిలో ముందుండాలని, దేవీ నవరాత్రులు సందర్భంగా మాలలు ధరించిన భవానిలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. దసరా సందర్భంగా ప్రతి ఇల్లు, ఇంటిలోని వ్యక్తులు,సుఖసంతోషాలతో, అష్ట ఐశ్వర్యాలతో తులతూగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, ప్రతి ఒక్కరికి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

## గుర్తు తెలియని వాహనం డి.. వ్యక్తి మృతి



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని బైపాస్ రోడ్డు సాయి గణేష్ నగర్ నందు వెంకటేశ్వర స్వామి గుడి సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. రాత్రి సుమారు 12 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తిని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. శవం గుర్తించలేని విధంగా ఉండటం వల్ల అట్టి మగ వ్యక్తికి సుమారు 55 నుంచి 60 ఏళ్ల వయసు కలిగి రెడ్ కలర్ టీ షర్టు, బ్లూ అండ్ వైట్ లైన్స్ లుంగీ కలిగి ఉన్నాడు. సమాచారం తెలుసుకున్న రూరల్ పోలీసులు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ సీఐ ఎం. రాజు తెలిపారు.

# నిర్ణీత లక్ష్యం మేరకు రైస్ డెలివరీ పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

ఉన్న 11 వేల 500 మెట్రిక్ టన్నులు రా రైస్, బాయిల్డ్ రైస్ 3500 మెట్రిక్ టన్నులు రాబోయే 20 రోజుల పని దినాలలో ఎఫ్.సి.ఐ. కు రైస్ మిల్లర్లు సరఫరా చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు రైస్ సరఫరా చేసేందుకు వీలుగా ఎఫ్.సి.ఐ. అధికారులు గోదాముల్లో స్పేస్ అందుబాటులో పెట్టాలని, గోదాములకు కనీస అప్రోచ్ రోడ్డు ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ఖమ్మం జిల్లా నుంచి గత రబీ సీజన్ కు సంబంధించి పెండింగ్ ఉన్న 42 వేల మెట్రిక్ టన్నుల రైస్ డెలివరీకు రోజుకు 600 మెట్రిక్ టన్నుల సరఫరా దాటడం లేదని, దీనికి కారణాలను అదనపు కలెక్టర్ ఆరా తీశారు. రవాణా చార్జీలకు సంబంధించిన బిల్లులు రైస్ మిల్లర్లు శనివారం నాటికి అందిస్తే ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని అన్నారు. రైస్ మిల్లర్లు తమ పూర్తి సామర్థ్యం మేరకు మిల్లింగ్ నిర్వహించి నిర్ణీత లక్ష్యం మేరకు రైస్ డెలివరీ సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. మిల్లర్ల దగ్గర ఉన్న నాణ్యమైన గన్ని బ్యాగులను తీసుకునేలా చర్యలు చేపడతామని అన్నారు. పిడిఎస్ బియ్యాన్ని ఎవరు ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయవద్దని, ఎవరైనా కొనుగోలు చేసినట్లు తెలిస్తే పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. సన్న వడ్ల మిల్లింగ్ సామర్థ్యం, అందులో ఉన్న సమస్యలపై ప్రభుత్వానికి లేఖ రాయాలని అన్నారు. అక్రమ రేషన్ బియ్యం గుర్తింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖరీఫ్ ధాన్యం కేటాయింపుల కోసం రైస్ మిల్లర్లు తప్పనిసరిగా 10 శాతం బ్యాంకు గ్యారెంటీ సమర్పించాలని అన్నారు. అనంతరం రైస్ మిల్లర్ల సమస్యలను తెలుసుకున్న అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈసమావేశంలో జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, ఎఫ్.సి.ఐ. అధికారులు, మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర్ రావు, మిల్లర్లు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## విజయదశమి శుభాకాంక్షలు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

- మహా అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల-ఎమ్మెల్యే మట్టా



**కల్లూరు అక్టోబర్ 01 ప్రజాజ్యోతి** ఖమ్మం జిల్లా కల్లూరు పట్టణంలో ఆర్య వైశ్యుల ఆధ్వర్యంలో మరియు పుల్లయ్య బంజర రోడ్డులో గల శ్రీ దుర్గ దేవి శరన్ననవరాత్రుల పూజా కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సత్తుపల్లి శాసన సభ్యులు మట్టా రాగమయి దయానంద్ భక్తులతో కలిసి పాల్గొన్నారు. శ్రీ దుర్గా దేవి మండప కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఎమ్మెల్యే మట్టా రాగమయిని పట్టు వస్త్రాలతో సన్మానించారు. దసరా నవ రాత్రుల సందర్భంగా శ్రీ దుర్గా దేవి రోజుకో అలంకరణలో భాగంగా భక్తులకు దేవి మహిషాసురమర్ధిని అవతారంలో భక్తులకు దర్శనంతో పాటు ఘనంగా పూజలు నిర్వహించారు. రాక్షసుని మీదకు దండెత్తి విజయం సాధించిన అమ్మవారు ఆశీస్సులు భక్తులు, ప్రజలపై ఎల్లప్పుడూ ఉంటాయని మంత్రి తుమ్మల నాగేశ్వరావు భక్తులకు ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దేవి ఉపాసకులకు ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు. దేవి మహాఅన్న ప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు చిత్తలూరి నరేష్, పసుమర్తి రాంబాబు, కల్లూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు లక్కినేని కృష్ణ ఏనుగు సత్యం బాబు, హనీమిరెడ్డి, పోట్రు సత్యం బాబు, పెద్ద బోయిన శ్రీనివాసరావు, రాజబోయిన శ్రీనివాస రావు, పొన్నూరు వెంకటేశ్వర్లు, తోట సుబ్బారావు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## త్రీ స్టార్ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక 42 డివిజన్లోని నిజాంపేట ప్రాంతంలో త్రీ స్టార్ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మాహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తుంబురు దయాకర్ రెడ్డి టి ఆర్ ఆర్ ఆర్థో యాక్సిడెంట్ కేర్ ప్రముఖ వైద్యులుఎంఎస్ ఆర్థో సర్జన్ డా తోట లక్ష్మణ్ మాజీ కార్పొరేటర్ తోట రామారావు పాల్గొని ఆ అమ్మవారి మండపంలో పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తుంబురు దయాకర్ రెడ్డి★ మాట్లాడుతూ మండపాల వద్ద జరిగే పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు అన్నదాన కార్యక్రమాలు నవరాత్రులకు ప్రత్యేక శోభను తీసుకొచ్చాయన్నారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలలో బాగంగా అమ్మవారి మండపాల కమిటీలు, స్వచ్ఛంద సంస్థలు, భక్తులకు పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితన కార్యక్రమాలు నిర్వహించడాన్ని హర్షించారు. ఇటువంటి సేవ దృక్పధ కార్యక్రమం నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులకు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారికి అమ్మవారి ఆశీస్సులు కలగాలని వారు వారి కుటుంబాల సుఖశాంతులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. డా తోట లక్ష్మణ్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో మనమందరం భక్తి పర్వంతో కుంకుమ



పూజ అన్న ప్రసాద వితరణ శోభాయాత్ర, నిర్వహించుకోవడం అమ్మవారి నవ రాత్రి ఉత్సవాలకు పెద్ద ఎత్తున శోభ తీసుకొస్తాయని మా హాస్పిటల్ ఉన్న నిజాం పెట్ ప్రాంతంలో మండపాన్ని ఏర్పాటు చేసి నన్ను ఆహ్వానించడం చాలా సంతోషంగా ఉందని. మీ ఉత్సవ కమిటీ సభ్యులకు నేనెప్పుడూ అందుబాటులో అండదండగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ,తోట రమేష్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సిఐను సత్కరిస్తున్న రిటైర్మెంట్ సిఐ జనార్ధన్



**నేలకొండపల్లి సెప్టెంబర్.1( ప్రజా జ్యోతి ):** నేలకొండపల్లి మండల ఎక్సేంజి సిఐగా జగన్నాథం నిన్నటి రోజున రిటైర్మెంట్ కాగా ఆయన స్థానములో సిఐగా రమేష్ ఎన్ఫోర్స్మెంట్స్ ఖమ్మంలో విధులు నిర్వహిస్తూ నేలకొండపల్లికి ఇంచార్జ సిఐ గా విధులు నిర్వహించుటకు నేలకొండపల్లికి వచ్చినారు. సిఐ రమేష్ కు రిటైర్మెంట్ సిఐ జనార్ధన్ ఎస్సై హెడ్ కానిస్టేబుల్ అతనకు పుష్పగుచ్చము ఇచ్చి శాలువ కప్పి ఆయను తోటి కానిస్టేబుల తో సత్కరించారు. సిఐ రమేష్ స్వస్థత స్థలం కరీంనగర్.

## అమ్మవారి దీవెనలు అందరిపై ఉండాలి.

(మొదటి పేజీ తరువాయి...)

మాట్లాడు తూ ఇందిరమ్మ ఇండ్లతో పేదల స్వంత ఇంటి కలసాకారం చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. ఇండ్ల బిల్లుల చెల్లింపులో ఎలాంటి జాప్యం లేకుండా జరుగుతుండటంతో లబ్ధిదారులు అనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రజాయోగ పనులైన రహదారులను బీటీ చేయటంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టినట్లు తెలిపారు. దసరాతో ప్రజల కుటుంబాలలో అనందాలు వెరవాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా ఉసిరికాయలపల్లిలో బతుకమ్మ సంబురాలలో పాల్గొని మహిళలతో ఆడిపాడారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, అడ్డగోడ ఐలయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, గుగులోత్ భీముడు, బానోత్ రమేష్, రెడ్డిబోయిన జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# కోటమైసమ్మ జాతర సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు

- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు.
- ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి.



**కారేపల్లి, అక్టోబర్ 1, ప్రజా జ్యోతి :** దసరా సందర్భంగా సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి ఆలయం వద్ద తెలంగాణ రాష్ట్రంలోని రెండవ అతిపెద్ద గా జరిగే జాతర కు వెళ్ళే వారికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నట్లు ఖమ్మం రూరల్ ఏసీపీ బి.తిరుపతిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం నుండి ఇల్లందు వెళ్లే సాదారణ ప్రజల వాహనాలు కారేపల్లి క్రాస్ రోడ్, గాంధీనగర్, సీతారాంపురం మీదుగా వెళ్ళాలని, ఇల్లందు నుండి ఖమ్మం వెళ్ళు ప్రయాణికులు లలితాపురం, గాంధీనగర్, కారేపల్లి క్రాస్, కామేపల్లి మీదుగా ఖమ్మం వెళ్లాలని సూచించారు. కారేపల్లి, ఇల్లందు నుంచి జాతరకు వచ్చే వాహనదారులు పోలంపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్ పార్కింగ్ వద్ద లారీలు, ట్రాక్టర్లు, బస్సులు, కార్లను పార్కింగ్ చేసుకోవాలన్నారు. గాదెపాడు, గాంధీనగర్, సీతారాంపురం నుండి వచ్చే భక్తులు ఇల్లందు మీదుగా పోలంపల్లి పార్కింగ్ స్థలానికి చేరుకొని వాహనాలను పార్కింగ్ చేసుకోవాలన్నారు. ఆటోల పార్కింగ్ కోసం పోలంపల్లి క్రాస్ రోడ్డు వద్ద పార్కింగ్ ను కేటాయించడం జరిగింది. ఉసిరికాయలపల్లి ప్రవేశ ద్వారం వద్ద ద్విచక్రవాహనాలకు పార్కింగ్ స్థలం కేటాయించబడిరదన్నారు. భక్తులు పార్కింగ్ ప్రాంతం నుంచి తిరుగు ప్రయాణంలో పోలంపల్లి(దుబ్బాతండా) మట్టి రోడ్డు మీదిగా ఇల్లందు చుట్టుప్రక్కల గ్రామాలకు, పోలంపల్లి మీదుగా భాగ్యనగర్ తండా, పేరుపల్లి, గుంపెళ్లగూడెం, మాదారం, గార్ల తదితర గ్రామాలకు చేరుకోవచ్చాన్నారు. జాతరకు వచ్చు భక్తులు తమ వాహనాలను నిర్దేశించి పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే ఉంచాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే రూ1000 జరిమాన విధించటం జరుగుతుందని తెలిపారు. జాతరకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకోని ట్రాఫిక్ అంతరాయం లేకుండా సజావుగా కొనసాగేందుకు ప్రతిఒక్కరూ పోలీసులకు సహకారించాలని కోరారు.

# నవ వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మట్టా



**కల్లూరు అక్టోబర్ 01 ప్రజా జ్యోతి :** కల్లూరు మండల పరిధిలోని చెన్నూరు గ్రామంలో శిరసాని రాధమ్మ రామారావుల కుమార్తె గంతోటి శ్రీను సృజన కుమారి కొడుకు నరేష్‌లావణ్య ల వివాహంలో పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించిన సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, చెన్నూరు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కె.వి.ఆర్ చౌదరి,మాజీ సర్పంచ్ సిరసాని జమలయ్య పసుమర్తి మోహన్ రావు యాదాల గోపాలరావు, గొర్రెపాటి రఘురాం కాకర్ల రామకృష్ణ నల్లజల మంగపతి బంధుమిత్రులు పాల్గొన్నారు.

# దేవతామూర్తుల వేషధారణలో పగటివేషగాళ్లు



**కారేపల్లి, సెప్టెంబరు 29, ప్రజా జ్యోతి :** పూర్వం గ్రామాల్లో అనేక మంది కళాకారులు వివిధ రకాల వేషధారణ లో వీధినాటికలు, అనేక కళలు ప్రదర్శించి ప్రజల మన్ననలు పొందుతూ వారిచ్చే ధాన్యం, నగదుతో జీవనం గడిపేవారు. రాను రాను పగటి వేషధా రుల కళలు, ప్రదర్శించే కళాకారులు అంతరించి పోతున్నారు. ఎక్కడో మారు మూల గ్రామాల్లో వివిధ కళలును ప్రదర్శిస్తు జీవనం గడుపుతున్నారు. ఇదే పద్ధతిలో సింగరేణి మండల పరిధిలోని విశ్వనాథపల్లి పంచాయతీలో మంగళవారం ఇద్దరు కళాకారులు ఐదు రోజులుగా రోజుకోవేషం వేస్తూ గ్రామస్థులను విశేషంగా ఆకరిస్తున్నారు. ఇలా ఐదు రోజులు పూర్తి అయిన తరువాత గ్రామంలో ఇంటింటికి తిరిగివారు ఇచ్చిన డబ్బులు తీసుకుని మరోఊరుకి వెళుతూ జీవనం గడుపుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పూర్వీకులు ప్రదర్శించిన కళలను ప్రదర్శిస్తూ కుటుంబాలను పోషంచుకుంటున్నట్లుగా తెలిపారు. తమలాంటి పేదవారిని ప్రజలు వారికి తోసిన సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నారు.

# దుర్గామాత మండపాలవద్ద అన్నదానాలు

- ప్రారంభించిన ఎస్సై ఎస్ నవిత, ప్రముఖులు.

**కారేపల్లి, సెప్టెంబర్ 1, ప్రజా జ్యోతి :** దేవి శరన్నవరాత్రుల సందర్భంగా నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా సింగరేణి మండలంలోని దుర్గా మాత మండపాల వద్ద బుధవారం మహా అన్నదాన కార్యక్రమాలను కమిటీ సభ్యులు నిర్వహించారు. పేరుపల్లి, కారేపల్లి క్రాస్ రోడ్, లింగం బంజార గ్రామాలలోని మండపాల వద్ద అన్నదానాలకు జరిగాయి. పేరుపల్లిలో జరిగిన అన్నదానాన్ని కారేపల్లి ఎస్సై సాయిన్ని నవిత, మాజీ వైస్ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, మాజీ సంత చైర్మన్ మల్లెల నాగేశ్వరరావులు ప్రారంభించారు. కారేపల్లి క్రాస్ రోడ్‌లో జరిగిని అన్నదానాన్ని ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, సూరపురెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి లు ప్రారంభించారు. అన్నదానానికి పెద్దఎత్తున తరలివచ్చారు. ఈసందర్భంగా మండపం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో పెద్దలు పుట్ట నాగేశ్వరరావు, దామళ్ల రామారావు, బోళ్ల రమేష్, కంచర్ల శ్రీనివాసరెడ్డి, సురభి నర్సింహరావు, చెన్నశెట్టి నాగయ్య, పుచ్చకాయ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**కారేపల్లి, సెప్టెంబర్ 1, ప్రజా జ్యోతి :** రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలై మృతి చెందిన ఘటన సింగరేణి మండలం రావోజీతండా వద్ద బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం పేరుపల్లికి చెందిన సిరికొండ కృష్ణ టీవీఎస్ మోపెడ్‌పై కారేపల్లి నుంచి పేరుపల్లికి వెళ్తున్నాడు. పేరుపల్లి నుండి కారేపల్లికి వస్తున్న కారు రావోజీ తండా మూలమలుపు వద్ద ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో టీవీఎస్‌పై ప్రయాణిస్తున్న సిరికొండ కృష్ణకు కాలు విరికి ఎముక విడిపోయి తీవ్రగాయాలైనాయి. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై సాయిన్ని నవిత బాధితుడిని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతు సిరికొండ కృష్ణ మృతి చెందాడు. దీనికి సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# దుర్గామాత అమ్మవారి మండపాల వద్ద మహిళలు కుంకుమ పూజలు

- ఘనంగా అమ్మవారికి పూజలు





**రఘునాధపాలెం ప్రజా జ్యోతి:** శ్రీ దుర్గా దేవి నవ రాత్రుల ఉత్సవాలలో భాగంగా పాపటపల్లి, రైల్వే కాలనీలో మండపాల వద్ద భక్తితో మహిళలు కుంకుమ పూజ దుర్గామాత విగ్రహాలకు తొమ్మిది రోజుల పాటు ప్రతీ రోజు వివిధ రూపాల్లో అమ్మవారిని అలంకరిస్తూ ప్రజలు తమ భక్తిని చాటుకుంటున్నారు. అమ్మవారు వివిధ రూపంలో భక్తులకు దర్శనమిచ్చింది. రైల్వే కాలనీ లో కొలువైన అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వ ర్యాలతో బాగుండాలని కుంకుమ పూజ నిర్వహించారు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన హోంగార్డు కు 34 లక్షల భీమా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** బుధవారం గత ఏడాది లో మాదారం నుండి ఖమ్మం విధులకు వెళ్తున్న ఖమ్మం యూనిట్ కు చెందిన హోంగార్డు చందర్ హెచ్ జి 915 కు జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు.ఈ నేపథ్యంలో యాక్సెస్ బ్యాంక్ సాలరీ అకౌంట్‌తో వచ్చే ప్రయోజనాలు, ప్రమాద బీమా సొమ్ము రూ. 34 లక్షల చెక్కును పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా హోంగార్డు కుటుంబ సభ్యులకు అందజేశారు.కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, హోమ్ గార్డ్ ఆర్ ఐ సురేష్, ఎం సురేష్ కుమార్ =క్లస్టర్ హెడ్ అరుణాభ బ్రాంచ్ మేనేజర్ బి.మాన్సింగ్ బ్రాంచ్ సేల్స్ మేనేజర్ జిల్లా సంక్షేమ సంఘం అధ్యక్షులు బంకా శ్రీను, మాజీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీ, జాతీయ ఉపాధ్యక్షులు 21 ఇ. వెంకటేశ్వర్లు,పి ఎల్ సి జి. వెంకన్న, డి. రమేష్, సిహెచ్ . నాగరాజు,కోశాధికారి నీరజ, డి. రవిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# హోంగార్డ్ ఆఫీసర్ ఎస్.కె రహీంకుమార్తెను అభినందించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఇటీవల మంగళగిరిలో జరిగిన 36వ సౌత్ జోన్ అథ్లెటిక్స్ నేషనల్ అథెటిక్స్ లో 800 మీటర్స్ పరుగు పందెంలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో 3 వ స్థానం సాధించిన ఎస్.కె అఫ్రీన్ ఖమ్మం జిల్లా హోంగార్డు ఆఫీసర్ ఎస్కే రహీం కుమార్తె ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభిందించారు. అదేవిదంగా కోచ్ ఎండీ గౌస్ ఆధ్వర్యంలోగత నెలలో జరిగిన సౌత్ జోన్ రాష్ట్రస్థాయిలో 800 మీటర్ పరుగు పందెంలో మొదటి స్థానంలో గోల్డ్ మెడల్, 4x4 రిలే లో 2 స్థానం సిల్వర్ మెడల్, జూనియర్ నేషనల్ స్టేట్ మిట్ లో 800 పరుగు పందెంలో గోల్డ్ మెడల్ సాధించారు.కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, ఆర్ ఐ సురేష్, హోగార్డ్ అసోసియేషన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.